Wed, November 18, 2015

ఈనాడు

తాజా వార్తలు

# డాల-స్‌లో మొక్కలు నాటిన ఎంజీ-ఎం-ఎ-న్‌టీ



ఎంజీఎంఎన్‌టీ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

ఇంట-ర్నె-ట్ -డెస్క్, హైద-రా-బాద్: అమె-రి-కా-లోని డాల-స్‌లో టెక్సాస్ ట్రీ ఫౌండే-షన్ భాగ-స్వా-మ్యంతో మహాత్మాగాంధి మెమో-రి-యల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఎంజీ-ఎం-ఎ-న్‌టీ) సంస్థ మొక్కలు నాటే కార్య-క్రమం చేప-ట్టింది. 100 మంది వలం-టీర్లు, టెక్సాస్ యూని-వ-ర్సిటీ విద్యా-ర్థులు దీనిలో పాల్గొ-న్నారు. ఈ సంద-ర్భంగా ఎంజీ-ఎం-ఎ-న్‌టీ సెక్ర-టరీ, కన్‌స్ట్ర-క్షన్ కమిటీ ఛైర్మన్ రావు కల్వల మాట్లా-డారు. టెక్సాస్ ట్రీ ఫౌండే-షన్ సభ్యులు జానెట్ మోనీ-యర్, గ్రూబిష్, టేలర్, అలెన్ మేఘూర్‌లను అభి-నం-దిం-చారు. ఎంజీ-ఎం-ఎ-న్‌టీ ఛైర్మన్ ప్రసాద్ తోట-కూర మాట్లా-డుతూ.. మహాత్మా గాంధీ కలలు కన్నట్లు పర్యా-వ-ర-ణాన్ని సంర-క్షిం-చా-లని పిలు-పు-ని-చ్చారు. ఈ నేప-థ్యంలో పారి-స్‌లో జరి-గిన ఉగ్ర-దా-డికి నిర-స-నగా, మృతు-లకు నివా-ళు-ల-ర్పిస్తూ మౌనం పాటిం-చారు.



ఈ కార్య-క్ర-మంలో పాల్గొన్న తైయాబ్ కుండ్‌వాలా, రావు కల్వల, షబ్నం మోడ్గిల్,

కుల-కర్ణి, సాయి సతీష్ గణేశ్, సుధీర్, రవి డొక్కు, రామ్ చౌదరి ఉప్పర్తి, సూర్య త్యాగరా-జన్, ముంతాజ్ తది-త-రు-లకు కృత-జ్ఞ-తలు తెలి-పారు.










